క్లుప్తంగా

గిరిజన మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ కె కృష్ణమూర్తి

పార్వతీపురంటౌన్: గిరిజన మహిళలకు జీరలు పంపిణీ చేసి పార్వతీపురం టౌన్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ కె కృష్ణమూర్తి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని డోకిశీల గ్రామంలో సర్పంచ్ సంపంగి జగదీష్ సమక్షంలో 30 మంది పేద గిరిజన, దివ్యాంగులైన స్త్రీలకు చీరలు, స్టీలు గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో బొమ్మి రమేష్, కిమ్మి చిరంజీవి, సర్వేపల్లి అప్పారావు, బేర వెంకటరమణ పాల్గొన్నారు.

బడిదేవరతల్లికి పూజలు



దప్పువాయిద్యాలతో అమ్మవారి ఘటాల ఊరేగింపు

పార్వతీపురం: మండలంలోని సంగంవలస గ్రామంలో బడిదేవర తల్లికి అన్నివర్గాలవారు ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని పలు వీధుల్లో అమ్మవారి ఘటాలను దప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏటా ఖరీఫ్ పనులు ప్రారంభమైన తరుణంలో పంటలు బాగా పండాలని, పొలాల్లో పనులు చేసేటప్పుడు విషజంతువుల నుంచి ఎలాంటి హాని జరగకూడదని అమ్మవారికి పూజలను చేస్తుంటారు. ఈ ఊరేగింపులో మహిళలు, పెద్దలు పాల్గొని మొక్కులు చెల్లించారు.

పీఆర్ పనులకు బిల్లుల చెల్లింపు



గుచ్చిమిలో ప్రారంభానికి సిద్ధంగా ఆర్బీకే భవనం

సీతానగరం: గ్రామాల్లో నిర్మాణాలు చేస్తున్న భవనాల పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపులు చురుగ్గా చేస్తుండడంతో పనులు చకచకా జరుగుతున్నాయి, ఈ మేరకు ఆదివారం భవనాల పనులను ఏఈ చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తయిన భవనాలను ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ప్రారంభించడానికి సిద్ధం చేసినట్లు చెప్పారు. గుచ్చిమి, నిడగల్లు,తామరఖండి, పెదంకలాం, కాశీపేట, గెడ్డలుప్పి, వెంకటాపురం గ్రామ సచివాలయాలు, రైతుభరోసా, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల(వెల్‌నెస్) భవనాల పనులు చురుగ్గా జరుగుతున్నట్లు తెలియజేశారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు పాల్గొన్నారు.

పూర్తి కావచ్చిన హౌస్‌హోల్డ్ సర్వే



తహసీల్దార్ ఎన్వీ రమణ

సీతానగరం: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన హౌస్‌హోల్డ్ సర్వే పూర్తి కావచ్చిందని తహసీల్దార్ ఎన్వీ రమణ తెలిపారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 18,306 గృహాలు, 62 పోలింగ్ కేంద్రాలుండగా 18,006 గృహాలలో సర్వే నిర్వహించినట్లు చెప్పారు. నిర్దేశించిన 62 పోలింగ్ కేంద్రాల్లో నియమించిన బీఎల్వోలు, 9మంది సూపర్‌వైజర్ల పర్యవేక్షణలో తనిఖీలు చేశామన్నారు. మొత్తం 95 శాతం సర్వే పూర్తికాగా రెండు రోజుల్లో శతశాతం సర్వే పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, బీఎల్వోలు, బీఎల్ఏలు పాల్గొన్నారు.

లచ్చయ్యపేటకు తీరనున్న మంచినీరు సమస్య



నిర్మాణం పూర్తయిన ఓవర్ హెడ్‌ట్యాంక్

సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట ప్రజలు ఎదురుచూస్తున్న మంచినీటి సమస్య తీరనుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్ పవన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం లచ్చయ్యపేటలో పర్యటించిన ఆయన జెడ్పీ నిధులు రూ.10 లక్షలతో నిర్మిస్తున్న మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంక్, ఇంటింటి కుళాయి పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృషి ఫలితంగా జెడ్పీ నిధులు ఓవర్ హెడ్‌ట్యాంక్ కోసం, జేజేఎం, జీజీఎంపీ నిధులు ఇంటింటి కుళాయిల నిర్మాణం కోసం విడుదలైనట్లు తెలియజేశారు. రెండు రోజు ల్లో ఇంటింటి కుళాయిల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించడానికి అవసరమైన మెటీరియల్‌ను సమకూర్చినట్లు తెలియజేశారు.

జగనన్నతోనే పేదరిక నిర్మూలన

● ఎమ్మెల్యే జోగారావు



లబ్ధిదారుకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే జోగారావు

బలిజిపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్ రెడ్డి ప్రభుత్వంలోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని ఎమ్మెల్యే జోగారావు అన్నారు. ఈ మేరకు బలిజిపేట మండలం బలిజిపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారులను కలిసి బుక్‌లెట్ అందజేసి వారికి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తుండడంతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు అడుగులు పడుతున్నాయని తెలిపారు. గడప గడపకు సంక్షేమం ఫలాలు అందించి మహిళల జీవనోపాధి, కుటుంబ సంక్షేమానికి దోహదపడుతున్నది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ప్రతి ఇంటా ఆర్థిక సమస్యలు తొలగించేందుకు మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నారని చెప్పారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పించి వారి సమస్యలు తీర్చాలని సూచించారు.

రక్షిత మంచినీటి పథకం ప్రారంభం

గొల్లవీధిలో రూ.15లక్షలతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం ట్యాంకును ఎమ్మెల్యే జోగారావు ప్రారంభించారు. 20వేల కిలోలీటర్ల తాగునీరు సరఫరా చేసే ట్యాంకు ప్రారంభంతో గొల్లవీధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీని నెరవేర్చామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జి.నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వి.సాయిరాం, మండల సచివాలయ కన్వీనర్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములునాయుడు, జ్యోతీష్, బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జి.సత్యన్నాయుడు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జోగారావు

సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదాలు

సాలూరు: కొత్త పీఆర్సీ ప్రకారం తమకు ఎంటీఎస్ పెంచినందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరలకు గురుకుల పాఠశాలల నాన్‌టీచింగ్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను ఆదివారం ఆయన స్వగృహంలో కలిసి సత్కరించారు. కార్యక్రమంలో పోల వెంకటనాయుడు, చింతల భాస్కరరావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.



ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొరను సన్మానిస్తున్న యూనియన్ నాయకులు, సిబ్బంది

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమావేశం నేడు

సాలూరు: నియోజకవర్గంలోని మెంటాడ మండలానికి ఈ నెల 25న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రానున్న నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై మంత్రి రాజన్నదొర తన స్వగృహంలో సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, కార్యకర్తలు, తదితరులు తరలిరావాలని మంత్రి కార్యాలయ వర్గాలు కోరాయి.

పుస్తక పఠనంతో విద్యార్థులకు మేలు

తెర్లాం: పుస్తక పఠనంతోనే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రతీ విద్యార్థి ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మా కిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి విచ్చేసిన విద్యార్థుల తో కథల పుస్తకాలు, ఇతిహాస గ్రంథాలు, పోటీ పరీక్షల పుస్తకాలను చదివించారు. అలాగే బొమ్మలు గీయడం, కథలు చెప్పడం, రాయడం వంటివి చేయించారు. అనంతరం లైబ్రేరియన్ మాట్లాడుతూ పుస్తక పఠనం చేయడం ద్వారా మంచి విజ్ఞానం కలుగుతుందని, మంచి స్నేహితుడి కంటే పుస్తకం ఎంతో విలువైనదన్నారు. ప్రతిరోజూ ఏదో ఒక పుస్తకం చదివేలా చూసుకోవాలన్నారు.

బాడంగి: స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించి, గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులతో లైబ్రేరియన్ ఆర్.దుర్గాప్రసాద్ వారికి నచ్చిన పుస్తకాన్ని వారితో చదివించారు. అనంతరం కంప్యూటర్ బేసిక్స్‌ను నేర్పించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని, మంచి జ్ఞానవంతులుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.

యంత్రాలతో వరినాట్లు



అంటిపేటలో తాడు ఉడుపు చేస్తున్న మహిళలు



కామందొరవలసలో ట్రేలలోఉన్న వరి నారును పరిశీలిస్తున్న ఏఓ అవినాష్

సీతానగరం: యాంత్రీకరణ విధానం ద్వారా ఖరీఫ్ వరిసాగు ఉభాలు చేయడం వల్ల రైతులకు ప్రయోజనముందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటివరకూ రైతులు ఖరీఫ్ వరి సాగు చేయాల్సిన భూమిలో కొద్దిపాటి విస్తీర్ణాన్ని భూమిగుల్ల బారే విధంగా చదునుచేసి వరినారు అదును చూసి పోయడం 25 రోజుల నుంచి 30 రోజుల వయసు కలిగి ఉన్న నారును తీసి దమ్ము చేసిన మళ్లలో నాట్లు వేయడం ఆనవాయితీగా వస్తోంది. దీంతో విసుగుచెందిన రైతులు యాంత్రీకరణ విధానంలో, తాడు ఉడుపు, డ్రమ్‌సీడర్ ద్వారా వరిసాగు చేస్తున్నారు. యంత్రాలతో అయితే ఒక రోజులో 8 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు వేయగలుగుతున్నామని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం రాయితీపై ఇస్తున్న యంత్ర పరికరాలతోనే గడువులోగా నాట్లు వేస్తున్నామని అంటున్నారు. అలాగే రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువు తయారీకి అవసరమైన పచ్చిరొట్ట పంటలను సాగు చేస్తున్నారు. వరినాట్లు వేసిన భూములలో వ్యవసాయ సిబ్బంది, వీఆర్‌వోలతో ఈ క్రాప్ చేయించాల్సిన అవసరం ఉంది. ఈ క్రాప్ చేయడం వల్ల పంటల బీమా వర్తిస్తుంది, పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు వర్తిస్తాయని అధికారులు వివరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల జయకేతనం



బొర్రమామిడి పంచాయతీ ఏడో వార్డు సభ్యురాలు సన్నమ్మ (ఏకగ్రీవం)



పనుకువలస పంచాయతీ ఏడో వార్డు సభ్యురాలు రెయ్యి సీతాలక్ష్మి (111 ఓట్ల మెజార్టీ)



మాతుమూరు పంచాయతీ 5వ వార్డ్ సభ్యుడు బలగ లోకేష్ (ఏకగ్రీవం)



మిలియాకంచురు పంచాయితీ 6వ వార్డు సభ్యుడు పాడి రామయ్య (ఏకగ్రీవం)

పాచిపెంట: మండలంలోని మాతుమూరు, బొర్రామామిడి, మిలియాకంచూరు, పనుకువలస పంచాయతీల్లో వార్డు సభ్యుల ఉప ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు హవా కనబరిచారు. మాతుమూ రు, బొర్రామామిడి, మిలియాకంచూరు పంచాయతీల్లోని మూడు వార్డు సభ్యులు స్థానాలను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. పనుకువలసలో ఎన్నిక జరగగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు 111 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. టీడీపీ మద్దతుదారుకు కేవలం 19 ఓట్లు మాత్రమే వచ్చాయి.

సన్మానం

బొబ్బిలి: డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన మడక కృష్ణమూర్తిని మండలంలోని చెల్లారపువలస గ్రామంలో ఆదివారం సన్మానించారు. ఇదే గ్రామానికి చెందిన ఆయన ఇటీవల విడుదలైన గ్రూప్–1 ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. సర్పంచ్ యు.గోవింద, మాజీ సర్పంచ్ రాము, ఎంపీటీసీ సీహెచ్ నారాయణరావు, సీహెచ్ సింహాచలం పాల్గొన్నారు.

పంచాయతీ ఉప పోరులో..

వైఎస్సార్‌సీపీ మద్దతుదారుల హవా

పంచాయతీ ఉప ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా కొనసాగింది. శనివారం పలుచోట్ల సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు ఎన్నికలు జరగ్గా, మెజార్టీ స్థానాలను అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొంది, మరోసారి పార్టీ బలం నిరూపించారు. ప్రజాసంక్షేమ పాలనకు ప్రజలు పట్టంగట్టారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రాజాం/వంగర/రేగిడి/సంతకవిటి: రాజాం నియోజకవర్గంలో పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించింది. నియోజకవర్గంలో 12 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల కాగా, ఇందులో 11 వార్డు మెంబర్ల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వీటిలో 8 స్థానాలను వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా దక్కించుకోగా, ఈ నెల 18వ తేదీన వంగర మండలం, రుషింగి పంచాయతీలో జరిగిన 2వ వార్డు ఎన్నికలో పార్టీ మద్దతుదారు యలకల రాముడమ్మ గెలుపొందారు. ఈ వార్డుతో కలిపి రాజాంలో ఒకటి, వంగరలో నాలుగు, రేగిడిలో మూడు, సంతకవిటిలో ఒక వార్డు వైఎస్సార్‌సీపీ ఖాతాలో చేరాయి.

ఓనె అగ్రహారంలో భారీ మెజార్టీ

వంగర మండలంలోని ఓనె అగ్రహారం, లక్ష్మీపేట పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థుల ఎన్నికలు జరిగాయి. వీటిలో ఓనె అగ్రహారంలో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కాబోతుల రుక్మిణమ్మ 301 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. లక్ష్మీపేటలో టీడీపీ మద్దతు అభ్యర్థి ఆవు సుజాత విజయం సాధించారు.

బొబ్బిలి/తెర్లాం/రామభద్రపురం/బాడంగి:

బొబ్బిలి నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల జరిగిన పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల ఉప ఎన్నికలో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు ప్రభంజనం సృష్టించారు. అత్యధిక స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొంది, మరోసారి పార్టీ సత్తా చాటారు.



రేగిడిలోని ఖండ్యాంలో వార్డు మెంబర్లుగా ఎన్నికైన వైఎస్సార్ సీపీ మద్దతుదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎన్నికల అధికారులు(ఫైల్)

వైఎస్సార్ సీపీ మద్దతు వార్డు మెంబర్లు వీరే..



పాదిలాపు సూరీడమ్మ, కంచరాం



కాయల గౌరమ్మ, కేఆర్‌పురం



పాలవలస వెంకటలక్ష్మి, కొట్టిశ



పెద్దింటి అప్పన్న, ఇరువాడ



నార్జాన స్వప్న, కొప్పరవలస



యలకల రాముడమ్మ, రుషింగి



పల్లి రమణమ్మ, ఆడవరం



గొలివి అనూరాధ, ఖండ్యాం



అధికర్ల నాగమణి, ఖండ్యాం

వైఎస్సార్ సీపీ మద్దతు వార్డు మెంబర్లు వీరే..



అలుగుబిల్లి వెంకటరమణ, పణుకువలస (మూడో వార్డు), తెర్లాం



దిండి రమేష్, పణుకువలస (ఎనిమిదో వార్డు), తెర్లాం



చొక్కాపు రమణమ్మ, సుందరాడ (ఎనిమిదో వార్డు), తెర్లాం



చింతగాడి రాములమ్మ, లింగాపురం(ఎనిమిదో వార్డు), తెర్లాం



చొక్కాపు రామకృష్ణ, కారాడ (రెండో వార్డు), బొబ్బిలి



ఊద పార్వతి, కారాడ (ఒకటో వార్డు), బొబ్బిలి



పూడి సత్యవతి, పాల్తేరు (ఆరో వార్డు), బాడంగి



ఊళ్ల సన్యాసమ్మ, రొంపిల్లి (ఏడో వార్డు), రామభద్రపురం

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం

● మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు ప్రభంజనం సృష్టించారని ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. ఆదివారం స్థానిక పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 66 సర్పంచ్ స్థానాలకు గాను 64 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరిగాయని, 30 చోట్ల వైఎస్సార్ సీపీ మద్దతు ఇచ్చిన అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైందన్నారు. ఎన్నిక ద్వా రా మరో 23 చోట్ల పార్టీ మద్దతుదారులు గెలవడంతో మొత్తం 53 స్థానాలు దక్కించుకున్నారన్నారు. అలాగే 1062 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, 999 చోట్ల ఎన్నికలు జరిగితే 810 చోట్ల పార్టీ మద్దతుదారులు గెలిచి, పార్టీ సత్తా మరోసారి చాటారన్నారు. తాజా ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడించిన ఓటర్లు ఏ ఎన్నికలైనా ఎప్పుడొచ్చినా ఫ్యాన్ గుర్తుకు, పార్టీ మద్దతుదారులకు అండగా ఉంటారనే విషయాన్ని స్పష్టం చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ఆరు వార్డులకు గాను ఐదుచోట్ల వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయం సాధించారని, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రాతిని ధ్యం వహిస్తున్న హిందూపురం నియోజకవర్గం చలివెందుల పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుదారు ఉపేంద్రరెడ్డి విజయం సాధించారన్నారు. టీడీపీ పెద్ద నేతల ఇలాకాలో కూడా వారి అనుచరులకు ఓటమి తప్ప లేదన్నారు. ఇదే 2024 ఎన్నికల్లో వారి ఓటమికి అద్దంపడుతోందన్నారు. రాజాం నియోజకవర్గంలోని 12 వార్డు మెంబర్లలో తొమ్మిదింటిని వైఎస్సార్‌సీపీ మద్దతుదారులు కైవ సం చేసుకోగా, టీడీపీకి కేవలం మూడు మాత్రమే వచ్చాయన్నారు. వంగర మండలంలో రెండు సర్పంచ్ స్థానాలకు ఎన్నిక జరగ్గా, పార్టీ మద్దతుదారులు అందులో ఒకటి గెలుచుకున్నారన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే ప్రజలంతా ఉన్నారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి చాలా నియోజకవర్గాల్లో డిపాజిట్లు కూడా రావన్నారు. 175 స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులే గెలుపొందుతారని జోస్యం చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులను గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

రామభద్రపురం:

మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తు అవుతాయని, విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ తిరుమలరా వు సూచించారు. స్థానిక పోలీస్ చెక్‌పోస్టును సందర్శించిన ఆయన రోడ్డు ప్రమాదాల నివారణకు పటి ష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మత్తు పదార్థాలు తీసుకుని, వాహనాలు నడపడం వల్లే రో డ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలతో పాటు మద్యానికి యువత బానిసలవుతున్నారని, ఇదే కొనసాగితే యువత జీవితం అంధకారంలో పడిపోతుందన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఎక్కడైన అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రామభద్రపురం అంతర్‌రాష్ట్ర కూడలి కావడంతో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి గంజాయి, ఖైనీ, గుట్కా వంటి నిషేధిత పదార్థాలు అక్రమంగా రవాణా జరిగే అవకాశం ఉన్నందున పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట ఎస్ఐ సురేంద్రనాయుడు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న సీఐ తిరుమలరావు

మొక్కజొన్న సాగుపై రైతుల ఆసక్తి

రేగిడి: మొక్కజొన్న సాగుపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. మండలంలోని మునకలవల స, కొర్లవలస, బాలకవివలస, పనసలవలస, అంబఖండి, బూరాడ తదితర గ్రామాల్లోని రైతులంతా మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రా మాల్లో వ్యవసాయాధికారి జి.మురళీకృష్ణ మొక్కజొన్న పంటను ఆశిస్తున్న తెగుళ్లు, నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పంట త్వరగా చేతికందిరావడంతో పాటు లా భాలు మెండుగా వస్తాయని ఈ నేపథ్యంలో రైతులు మొక్కజొన్న సాగుపై మక్కువ చూపి స్తున్నారన్నారు.

సాగునీరు పుష్కలం

సంతకవిటి: మండలంలో ఖరీఫ్ వ్యవసాయ పనులకు సంబంధించి, సాగునీరు పుష్కలంగా లభిస్తోంది. రంగారాయపురం వద్ద నాగావ ళి నది నారాయణపురం ఆనకట్టలోకి వరదనీరు భారీగా వచ్చి చేరుతోంది. ప్రస్తుతం వరి నాట్లుకు సాగునీరు ఇబ్బందులు లేకుండా ఇక్క డి కుడికాలువ ద్వారా దాదాపు 800 క్యూసెక్కు ల నీటిని అధికారులు విడిచిపెడుతున్నారు. గతంలో సాగునీటి కోసం ఇబ్బందులు పడేవారమని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత విత్తనాల దగ్గర నుంచి పంట విక్రయం వరకు అన్నీ సౌకర్యాలు సకాలంలో కల్పిస్తోందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.